తెలంగాణ ప్రభుత్వం మరవదని తెలియజేస్తున్నాను. మా ఉద్యోగాలు మాకే అనే పద్ధతిలో మా ట్యాగ్‌లైన్‌లో ఎలా అయితే వ్రాసుకున్నామో ఆ విధంగా తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇస్తామని, ఆ బాధ్యత తెలంగాణ ప్రభుత్వం మరవదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నైపుణ్యాల అభివృద్ధి కొరకై నిధుల కొరత ఉండద్దనే విషయాన్ని మా అధికారులతో చర్చించుకోవడం జరిగింది. Employment Generation అనేది ప్రభుత్వ పరంగా ఐదు శాతం కూడా ఉండదు. 90 నుండి 95 శాతం వరకు ఉద్యోగాలు దుబాయ్‌కి వెళ్లి గానీ, ప్రైవేటు పరిశ్రమల్లో పని చేసి గానీ చేసుకుంటున్నారు. అందుకనే మన వారికి communication skills లేవని, భాష రాదని, గ్రామాల్లోనుండి మా ఎల్లన్న కొడుకో, మల్లన్న కొడుకో వస్తడు. వాళ్లు టై కట్టకపోవచ్చు, ఇంగ్లీషు రాకపోవచ్చు. అలాంటివారికి కనీసం నైపుణ్యాల అభివృద్ధి పెంచాలనే ఆలోచన ఉంది. ఖచ్చితంగా ఈరోజు న్యాక్ ఆధ్వర్యంలో గానీ, సిజిజి లాంటి సంస్థలతోటి నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణను ఇప్పిస్తాము. ఇప్పటికే సిజిజిలో, న్యాక్‌లో మొదటి బ్యాచ్‌లు మొదలయ్యాయి. వారికి శిక్షణను ఇవ్వడమే కాకుండా వారిని ప్రోత్సహించాలని రూ.5వేల నుండి రూ.10వేల వరకు గౌరవ వేతనంగా శిక్షణను పొందుతున్న సందర్భంలో జీతం కూడా ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. అందుకని వీటన్నింటి విషయంలో బాధ్యత మరచిపోయి లేమని తెలియజేస్తున్నాను.

ఒక్క మాటలో చెప్పాలంటే, ఉద్యమాల్లో పనిచేసిన వారిమి కాబట్టి, మేము ఆరోజు వేలెత్తిపెట్టి చూపించాము కాబట్టి, మళ్లీ వేరే పార్టీలు గానీ, సంస్థలు గానీ మావైపు వేలెత్తి పెట్టి చూపించకుండా ఉండే పద్ధతిలో ఆ sensitivity తో, ఆ నిబద్ధతతో, ఆ commitment తో, ఆ conviction తో పని చేయాలని అనుకుంటున్నాము. కాబట్టి తప్పకుండా వచ్చే సంవత్సరం నాటికి ఇదే సభలో ఇది అమలు చేసిన తరువాతనే నేనే మళ్లీ మాట్లాడుతానని తెలియజేస్తూ, ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లుని పాస్ చేయడానికి సభ్యులందరు యునానిమస్‌గా మద్దతు తెలపాలని కోరుతూ, తమరికి ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ విషయంలో గత ప్రభుత్వాలు ఏమి చేశాయో చేశాయి. కానీ, ఈరోజు మీరు ఏమి చేయబోతున్నారంటే, వారి చెప్పులోనే మీరు కాలేయబోతున్నారా అనేది నేనడుగుతున్నాను. ఏ ప్రభుత్వమైతే ఫలానా వారికి కట్టబెడుతున్నారని తెలంగాణ రాష్ట్రసమితి నాయకులు అన్నారో ఆ ప్రైవేటు వ్యక్తిని తీసి 95 యాక్టు చేసి ఆయనకు రూ.300కోట్లు ఇవ్వబోతున్నారు. ఇది వాస్తవమా? కాదా? ఆయనకు రూ.300కోట్లు ఎందుకిస్తున్నారు? ఆయన తప్పు చేశారని అన్నారు కాబట్టి ఆయనకు punishment క్రింద పెనాల్టీ వేయాల్సింది పోయి, మళ్లీ మీరు ఆయనకు డబ్బులిచ్చి, 95 యాక్టు చేసి రైతులని ముంచుతారా మీరు? ఇది కరెక్ట్ కాదు. ఆ ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. కానీ, మీరు ఆ యాజమాన్యానికి డబ్బులు ఇస్తే మాత్రం బాగుండదు. కాబట్టి దానిమీద క్లారిఫికేషన్ ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, దానిమీద తెలంగాణ ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ఖచ్చితంగా ఆ సమస్యను పరిష్కరించుకునే బాధ్యత ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation (No.1) Bill, 2015 be taken into consideration".

(Pause)

**CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR. CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House: The Question is:

"That there are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they do stand part of the Bill"

(Pause)

Motion was carried and the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI EATALA RAJENDER, (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2015 (No.1 of 2015)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Appropriation Bill, 2015 (No.1 of 2015)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**THE TELANGANA APPROPRIATION (NO.2) BILL, 2015**

MR. CHAIRMAN: The question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2015 be taken into consideration".

(Pause)

**CLAUSES 2, 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR. CHAIRMAN: There are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House: The Question is:

"That there are no amendments to the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they do stand part of the Bill"

(Pause)

Motion was carried and the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

6.40 సా. SRI EATALA RAJENDER, (MINISTER FOR FINANCE): Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2015 (L.A. Bill No.2 of 2015)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Appropriation Bill, 2015 (L.A. Bill No.2 of 2015)" be passed.

(PAUSE)

The motion is carried and the Bill was passed.

## ప్రకటనలు

### ప్రభుత్వ లెక్కల, అంచనాల, ప్రభుత్వ రంగ సంస్థల మరియు సౌత్‌సెంట్రల్ రైల్వే కమిటీలకు సభ్యుల నియామకం గురించి

I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee of Public Accounts for the year 2015-16:

1. Sri Paturi Sudhakar Reddy
2. Sri Sabavat Ramulu Naik
3. Sri Farooq Hussain

I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Public Estimates for the year 2015-16:

1. Sri K. Janardhan Reddy
2. Sri D. Rajeshwar Rao
3. Sri M.S. Prabhakar Rao
4. Sri Aminul Hasan Jafri

I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the Committee on Public Undertakings for the year 2015-16:

1. Sri Karne Prabhakar
2. Sri Poola Ravinder
3. Sri M. Ranga Reddy

I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve on the reconstituted Committees for the year 2014-2016 of South Central Railway, Secunderabad:

1. Sri D. Rajeshwar Rao — ZRUCC, Secunderabad
2. Sri Sabavat Ramulu Naik — DRUCC, Hyderabad

## సందేశము

### పదవీ విరమణ చేస్తున్న తెలంగాణ శాసన పరిషత్తు సభ్యులను ఉద్దేశించి వీడ్కోలు సందేశం

మిత్రులకు చిన్న మనవి. **29.3.2015** మరియు **1.5.2015** వ తేదీల్లో తెలంగాణ శాసన పరిషత్తు సభ్యులుగా పదవీ విరమణ చేస్తున్న గౌరవ సభ్యులకు వీడ్కోలు సందేశం.

**29.3.2015** వ తేదీన పదవీ విరమణ చేస్తున్న తెలంగాణ శాసన పరిషత్తు గౌరవ సభ్యులు సర్వశ్రీ కె.ఆర్. అమోస్ గారు, ధర్మపురి శ్రీనివాస్ గారు, నాగపురి రాజలింగం గారు, పీర్ షబ్బీర్ అహ్మద్ గారు, కె. యాదవరెడ్డి గారు, బాలసాని లక్ష్మీనారాయణ గారు, బోడకుంటి వెంకటేశ్వర్లు గారు, డా.కె. నాగేశ్వర్ గారు, కపిలవాయి దిలీప్‌కుమార్ గారు, మరియు బి. వెంకట్రావుగార్లు , మరియు అదే విధంగా మే1 వ తేదీనాడు సర్వశ్రీ నేతి విద్యాసాగర్ గారు, వి. భూపాల్ రెడ్డిగారు, పి. భానుప్రసాదరావుగారు, ఎస్. జగదీశ్వర రెడ్డిగారు, అరికెల నర్సారెడ్డిగారు, పోట్ల నాగేశ్వర రావుగారు, పట్నం నరేందర్ రెడ్డి గార్లు కూడా పదవీ విరమణ చేయబోతున్నారు. అయితే వీరు పదవీ విరమణ చేసే సమయానికి సభ సమావేశంలో ఉండే అవకాశం లేకపోవడం వల్ల, వీరికి కూడా ఇదే వీడ్కోలు సభగా భావించవలసిందని వారిని నేను కోరుతున్నాను.

సీనియర్ సభ్యులు, అనుభవజ్ఞులు మరియు శాసన కార్యనిర్వహణ పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగిన మీరంతా ఒకేసారి పదవీ విరమణ చేయబోతున్నందున మొట్టమొదటి